
2లో

## వై ఎస్ అర్ ఆరోగ్యశ్రీ ని సద్వినియోగం చేసుకోవాలి

- యంపీడీఓ తోట చందన

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 19 మంగళవారం సంపుటి : 27 సంచిక : 278

# 2024 ఎన్నికల బరిలో గిద్దలూరు వైసీపీ అభ్యర్థిగా అన్నా రాంబాబు

- ఎమ్మెల్యే అన్నా తనయుడు డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య
- సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో వెల్లడి





అగ్ని న్యూస్, గిద్దలూరు: వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు పోటీ చేయుచున్నారని ఎమ్మెల్యే అన్నా తనయుడు, యువ నాయకులు డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. సోమవారం గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలోఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలు రాజిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ చిత్ర పటానికి వైసీపీ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజల గళం విప్పాలంటే సోషల్ మీడియాది ముఖ్య పాత్ర అన్నారు. పార్టీ సైనికులుగా వైసీపీ సోషల్ మీడియా సభ్యులు కృషి చేసి ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజయానికి కృషి చేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వై నాట్ 175 అనే జగనన్న నినాదాన్ని ముందుకు తీసుకెళ్ళి జగనన్న ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.వైసీపీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వాటిని తిప్పి కొట్టడంలో సోషల్ మీడియా బాధ్యత ముఖ్యమైనదన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రాష్టంలో జగనన్న చేస్తున్నకృషి ఎంతో గొప్పదన్నారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో కూడా మన ఎమ్మెల్యే అన్నా ముందుంటారన్నారు. వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కుటుంబ సభ్యులు అందరూ కలిసికట్టుగా పని చేసి ఎమ్మెల్యే అన్నా విజయానికి కృషి చేయాలన్నారు.

2లో

# అంగన్వాడీలను అసెంబ్లీ ముట్టడి వరకు తేవద్దు

- ర్యాలీలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్ హెచ్చరిక




అగ్ని న్యూస్,మార్కాపురం: అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం అమానుషమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమం సోమవారానికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 2లో

# వై ఎస్ అర్ ఆరోగ్యశ్రీ ని సద్వినియోగం చేసుకోవాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రతీ కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకం వర్తింపు పరిధిని పెంచారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని యం పి డి ఓ తోట చందన తెలిపారు. సోమవారం స్థానిక యం పి డి ఓ కార్యాలయంలో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిధిని పెంచిన సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ గతంలో 5 లక్షల వరకు మాత్రమే ఉన్న పరిధిని 25 లక్షల వరకు, క్యాన్సర్ వంటి వ్యాధికి సైతం పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం సి యం జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన ఆరోగ్య శ్రీ బ్రోచర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, మల్లారెడ్డి, సి ఐ ఆవుల వెంకటేశ్వర్లు, డిప్యూటీ డి యం హెచ్ ఓ పద్మావతి, కే రాహుల్ లు, వైద్య అధికారులు డా రోహిత్ పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల బరిలో గిద్దలూరు వైసీపీ అభ్యర్థిగా అన్నా రాంబాబు

నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే అన్నాను మీరందరూ అభిమానిస్తున్నారన్నారు. జిల్లా వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షురాలు రాజిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కి రాష్ట్రము లోనే అత్యధిక రెండవ మెజారిటీ అందించిన గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలిచేలా ప్రతి ఒక్క సోషల్ మీడియా సభ్యులు కృషి చేయాలనికోరారు. అనంతరం నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పులూరి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు కృష్ణ చైతన్య ని, వైసీపీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలిని భారీ గజమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఈ నెల 21 న ముఖ్య మంత్రి జగనన్న పుట్టినరోజు ను పురస్కరించుకొని వైసీపీ సోషల్ మీడియా సభ్యులు భారీ కేక్ ను కట్ చేసి జగనన్న కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు, ఆరు మండలాలు, గిద్దలూరు నగర పంచాయతీ ల మండల కన్వీనర్ లు, జెసియస్ ఇంచార్జి లు, సోషల్ మీడియా సభ్యులు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను అసెంబ్లీ ముట్టడి వరకు తేవద్దు

రవీంద్రనాథ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంతో పాటు మంచి వేతనాలను అందిస్తామని పదేపదే వాగ్దానం చేసిన జగన్ అధికార అనంతరం ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించకపోగా మరోవైపు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, దయచేసి అసెంబ్లీ ముట్టడి చేసే కార్యక్రమానికి పరిస్థితులు తీసుకురావద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అంగన్వాడీలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు చేస్తున్న శ్రమ వెలకట్టలేనిదని,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వీరి భాగస్వామ్యం ఉన్నదని గుర్తు చేశారు. నెలకు కేవలం రూ 11,500 టీచర్ లు, అయా లకు రూ 7,000 ల వేతనాలతో అంగన్వాడీలు, వాళ్ళు వారి కుటుంబాలను ఏ విధంగా నెట్టుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేసే ప్రతి ఒక్కరికి కనీస వేతనం రూ 26 వేలు ఉండాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు స్పష్టంగా పాలక వర్గాలకు ఆదేశాలను జారీ చేసినప్పటికీ వాటిని ఎక్కడ పాటించిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. చిన్నపిల్లలు, గర్భవతులకు పోషక విలువలను సకాలంలో అందించి వారి ఆరోగ్యాలను కాపాడుతూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేస్తున్న అంగన్వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అన్ విమర్శించారు. అంగన్వాడి సమస్యలను పరిష్కరించకుండా మరోవైపు సచివాలయం సిబ్బందిని అంగన్వాడీ కేంద్రాలకు పంపిబలవంతంగా తెరవాలనే ఆలోచన చేయడం నీతిమాలిన చర్యని తీవ్రంగా విమర్శించారు. మరోవైపు సమ్మె చేస్తున్న వారిపై బెదిరింపు ధోరణితో అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరించడం మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. అలాగే రాష్ట్రములో సమ్మె చేస్తున్న ఉద్యమకారులపై అక్రమ కేసులు బనాయించేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామనిహెచ్చరించారు. అర్థంపర్థం లేని 5 యాప్ లతో అంగన్వాడీలకు పనిభారం,పని ఒత్తిడి పెరిగిందని కావున అన్ని యాప్ కలిపి ఒకే యాప్ క్రిందకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షమందికి పైగా తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు స్వచ్ఛందంగా ఇంత పెద్ద ఎత్తున ఆందోళన చేయడం హర్షనీయమని, ఈ ఉద్యమం ఇతర సంఘాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు టి. రేణుకా దేవి ప్రధాన కార్యదర్శి సి .వెంకటరత్నం, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్కె కాశీం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి కల్పన, ఏ ఆవులయ్య, పి. రూబెన్, భాగ్యం,మల్లేశ్వరి, వై సుబ్బమ్మ , లక్ష్మి, రమా, ప్రభావతి,సుభాషిని, రాజ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల కు కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మైనారిటీలు



అగ్ని న్యూస్, ఒంగోలు: టీడీపీ కార్యాలయం నందు ఒంగోలు నగరానికి చెందిన మహబూబ్ బాషా, షైక్ సిలార్ ల ఆధ్వర్యంలో మైనారిటీ సెల్ నాయకులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఒంగోలు పార్లమెంటు మైనారిటీ సెల్ కార్యదర్శులుగా వారిరువురి ని నూతనంగా నియమించిన సందర్భంగా వారు దామచర్ల జనార్దన్ రావు ని కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంట్ మైనారిటీ సెల్ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్,మార్కాపురం: నెహ్రూ బజార్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు గల శివాలయంలో నవంబర్ 28 నుండి డిసెంబర్ 18 సోమవారం వరకు ప్రతిరోజు ఉదయం సుబ్రహ్మణ్యస్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష పూజలు, అర్చనలు అలంకరణలు సాయంత్రం విశేష సహస్ర అర్చనలు పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భాగంగా సోమవారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఉదయం పూట స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పూజలు చండీ హోమం చేయడం నిర్వహించారు. చండీ హోమం ఉభయ దాతలుగా ఎల్లాల శ్రీనాథ్ ధర్మపత్ని పద్మావతి లు వ్యవహరించారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

### నాగంపల్లిలో ఆదర్శ గ్రామయోజన

# గ్రామ సభ




అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి క్రిస్టియన్ పాలెం లో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన గ్రామసభ సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యంపిడిఓ అద్దంకి శ్రీనివాస్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తాతిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మరియు యంపిటిసి కోండ్రు వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రటరీ ఖాశిం, ప్రజలు పాల్గొన్నారు.

### బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా

# గ్రామ సభ



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణ భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా కె.అంకిరెడ్డి ని నియమించారు.సోమవారం పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు, అంకిరెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖమ్మం వెంకటరమణ, విశ్వకర్మ అసెంబ్లీ ఇన్చార్జి ఏవి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్వీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం ప్రశాంతంగా జీవిద్దాం




అగ్ని న్యూస్,మార్కాపురం: ప్లాస్టిక్ వాడకం మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రశాంతంగా జీవిద్దాం అని నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ బి.కళావతి అన్నారు. సోమవారం మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బి.కళావతి మాట్లాడుతూ ప్లాస్టిక్ పదార్థాలను కవర్లను వాడి పడేయడం వలన భూమిలో సంవత్సరాలు తరబడి అలానే ఉంటదని దాని వలన అనేక రుగ్మతల బారిన పడుతున్నామని వాటిని తిన్న జీవులు కూడా ప్రమాదంలో పడిపోతాయని,రానున్న కాలంలో మానవ మనుగడకు తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, తద్వారా ప్రశాంతంగా జీవించుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి. సుధారాణి వాలంటీర్ నాగమణి పొదుపు సంఘాల సభ్యులు రాణమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వన విహారిలో చిత్రలేఖనం పోటీలు

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు మండలం దిగువమెట్ట నల్లమల అటవీ ప్రాంతంలోని వనవిహారిలో అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వైవి. నరసింహారావు ఆధ్వర్యంలో రేంజ్ ఆఫీసర్ జీవన్ కుమార్, డిఆర్వో వంశీ కృష్ణ పర్యవేక్షణలో ప్రజలకు ఓపన్ ఆర్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా చిత్రకారులు పాల్గొని ప్రకృతి లో సంచరించే వన్యప్రాణుల చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ... ప్రకృతి రమణీయత ను, నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను గుర్తు కొచ్చే విధంగా చిత్రకారులు బొమ్మలు గీశారని అన్నారు. అలానే ప్లాస్టిక్ ఫ్లెక్సీలను అరికడుతూ క్లాత్ బ్యానర్ పై చిత్రకారులు బొమ్మలు గీశారని అన్నారు. ప్రకృతి వన్యప్రాణులను ఉద్దేశించి బొమ్మలు గీసేందుకు ప్రకాశం జిల్లా నుంచే కాకుండా గుంటూరు ,పల్నాడు,నంద్యాల జిల్లాల ప్రాంతాల నుంచి కూడా పలువురు చిత్రకారులు వచ్చి పాల్గొనట్లుగా అటవీశాఖ అధికారులు తెలిపారు.వన్య ప్రాణులపై ప్రకృతి పై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు. పోటీలలో ప్రతిభ కనబరుస్తూ చక్కటి చిత్రాలు గీసిన వారికి అటవీశాఖ అధికారులు శాలువా, మెడల్ తో పాటు ప్రశంస పత్రంతో సత్కరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం ప్రకారమే జీవించాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం ప్రకారమే జీవించాలని ప్యానల్ న్యాయ వాది షేక్.ఫాజిల్ తెలిపారు.మైనార్టీల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ఉన్న షాది ఖానా ఫంక్షన్ హాల్ నందు మండల న్యాయసేవాధికార సంస్థ,గిద్దలూరు వారు ప్యానల్ న్యాయవాదులచే న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయ వాది షేక్.ఫాజిల్ మాట్లాడుతూ భారత దేశంలో నివసించే ఏ మతానికి సంబంధించిన వ్యక్తిఅయిన భారత రాజ్యాంగం ప్రకారం మాత్రమే జీవించ వలెనని.అందులో పొందు పరచిన హక్కులు,విధులను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించవలెనని తెలిపారు.ఏ వ్యక్తి అయిన న్యాయ సహాయం మరియు న్యాయ వాది కొరకు మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.పిచ్చయ్య,డి.సిద్దయ్య కె.జనార్దన్ రాజు,ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమసంఘము అధ్యక్షులు షేక్. మహబూబ్ భాష ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, మత పెద్దలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మేకలు, గొర్రెల కాపరులకు రుణాలు, పెన్షన్లు మంజూరు చేయాలి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఏపీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం  పెద్దారవీడులో గొర్రెల కాపరులకు సమస్య పరిష్కరించాలి పశువులు బీమా పథకం పునరుద్ధరించాలని 50 శాతం సబ్సిడీ రుణాలను ఇవ్వాలని పశువు నష్టపరిహార నిధులు వెంటనే విడుదల చేయాలని,గొర్రెలకు తాగునీరు సమస్య ఎక్కువగా ఉన్నందున బోర్లు వేయించి తొట్లు కట్టించి ఇవ్వాలని కోరారు.సంవత్సరానికి నాలుగు సార్లు నివారణ మందులు ఇవ్వాలని డిమాండ్లతో గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తరగాలో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి రుణాలు ఇవ్వాలన్న డిమాండ్లతో కూడిన అర్జీని గ్రామ సచివాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మన బోయిన శివయ్య యాదవ్ గ్రామ కమిటీ సభ్యులు పుచ్చకాయల బాలయ్య యాదవ్ బత్తుల రాజయ్య బత్తుల ఎల్లయ్య బొమ్మనబోయిన సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.




# గుంటూరు-కాచిగూడ రైలు రద్దుతో తీవ్ర ఇబ్బందుల్లో ప్రయాణీకులు

## - పునరుద్ధరించాలని డిమాండ్



అగ్నిన్యూస్, గిద్దలూరు:గుంటూరు–కాచిగూడ రైలును పునరుద్ధరించి తమ ఇబ్బందులను తీర్చాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు. డబ్లింగ్ పనుల కారణంగా గుంటూరు–కాచిగూడ ట్రైన్ రద్దు చేయడంతో గిద్దలూరు, మార్కాపురం, దొనకొండ, కురిచేడు పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే గాక ఈ మార్గం గుండా అధికారులు పలు రైళ్లు రద్దు చేశారు.రెండు నెలలు గడుస్తున్నా పనులు పూర్తి కాకపోవడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మిగతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు అన్నీ రాత్రిపూట తిరుగుతున్నాయి.కానీ ఒక్క గుంటూరు కాచిగూడ ట్రైన్ మాత్రమే రద్దు చేయడానికి కారణం ఏమిటని ఇక్కడి ప్రజలు,ఉద్యోగులు,విద్యార్థులు, ఉపాధి కోసం వెళ్లే వాళ్లుఅధికారులను ప్రశ్నిస్తున్నారు.గిద్దలూరు, మార్కాపురం,దొనకొండ, కురిచేడు నుంచి కాచిగూడకు రైలులో వెళ్లాలంటే రూ. 200 ఖర్చు అవుతుంది. ఇప్పుడు ట్రైన్ రద్దుతో ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీ బస్సుల్లో వెళ్లి రావాలంటే ఒక్కరికి సుమారుగా రూ. 2000 ఖర్చు అవుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇక కుటుంబంతో వెళ్లాలంటే రూ. 10000 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు.చాలా మంది ఉపాధి కోసం హైదరాబాదుకు వెళుతుంటారు వీరు ఈ ఖర్చును భరించలేక ఇక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాత్రిపూటనడిచే గుంటూరు - కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలును పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

